



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 268

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 3 మార్చి 2024


## రాజకీయాల్లో కనీస విలువలు ఉండక్కర్లేదా?

- పవన్ కల్యాణ్ భరించలేక ఒకటే మాటన్నాడు
- టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం
- జగన్ ను ఇంటికి పంపాల్సిన అవసరం ఉంది
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు









**నెల్లూరు,కలంకౌంటర్ :** నెల్లూరు రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాష్ట్ర రాజకీయాల్లో సింహపురి రాజకీయాలు ఎప్పుడూ ప్రత్యేకమేనని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేరికతో టీడీపీకి మరింత బలం చేకూరినట్టయిందని తెలిపారు. న్యాయం కోసం పోరాడిన సమర్థ నాయకుడు వేమిరెడ్డి అని కొనియాడారు. వేమిరెడ్డిని పార్టీలో చేరాలని తానే స్వయంగా వచ్చి ఆహ్వానించానని, అది వేమిరెడ్డి ప్రత్యేకత అని చంద్రబాబు వివరించారు. సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రశ్నించిన వారిని వేధించడమే జగన్ పని అని వ్యాఖ్యానించారు. ఆనం రామనారాయణరెడ్డిని, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కూడా ఇలాగే వేధించాడని వెల్లడించారు. అహంభావంతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తున్న వ్యక్తిని ఇంటికి పంపాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్ పరిస్థితి నచ్చక సొంత పార్టీ వారే తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారని వెల్లడించారు. ఐదు కోట్ల ప్రజానీకం క్షేమం కోసం అందరూ ఆలోచించాలని అన్నారు. "చెల్లెలు షర్మిలకు అన్యాయం చేశాడు. పాపం, ఆమెకు ఆస్తిలో వాటా ఇవ్వలేదు. ప్యాలెస్ రాజకీయాలు జరిగాయి. ఇప్పుడామె కూడా ఒక పార్టీలో చేరింది. ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలైంది. అందుకే నేనేమీ మాట్లాడను. వాళ్ల అన్నపై ఉండే కోపంతో ఆవిడ మనల్ని కూడా విమర్శిస్తోంది. అయినా మేమేమీ బాధపడడంలేదు. సమాధానం చెప్పుకునే సమర్థత తెలుగుదేశం పార్టీకి ఉంది. ఆ విషయం ఆవిడ కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇక్కడో విషయం గమనించాలి. ఎన్నికల ముందు సొంత చెల్లెలితో పాదయాత్ర చేయించి, ఊరూరా తిప్పి ఎలా ఉపయోగించుకున్నాడో అందరూ చూశారు. బాత్రూంలో టిష్యూ పేపర్ ను విసిరేసినట్టు చెల్లెల్ని వదిలేశాడు. కుటుంబాల్లో తగాదాలు రావడం సహజమే. కానీ సోషల్ మీడియాలో ఆమె నీపై పోరాడుతోందని ఆమె పుట్టుకపై కూడా నీచంగా మాట్లాడావు. నీ సొంత చెల్లి పుట్టుకను దారుణంగా చిత్రీకరిస్తుంటే నీ కన్నతల్లికి అవమానం కాదా? కనీసం ఆ ప్రచారాన్ని ఖండించారా. మమ్మల్ని కూడా ఇలాగే తిడుతుంటారు. పవన్ కల్యాణ్ ను కూడా తిట్టారు. చివరికి పవన్ కల్యాణ్ భరించలేక మొన్న మీటింగ్ లో ఒకటే మాటన్నాడు. అవునయ్యా.. నాకు ముగ్గురు పెళ్లాలు ఉన్నారు..నువ్వు నాలుగో పెళ్లాంగా రమ్మన్నాడు. దాంతో ఏం చేయాలో అర్థంకాక వాళ్లు పీక్కుంటున్నారు. రాజకీయాల్లో కనీస విలువలు ఉండక్కర్లేదా? ఇంత దగాకోరు రాజకీయాలు చూస్తే చాలా బాధేస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఫ్లెక్సీలు మార్చినంత సులభంగా అభ్యర్థుల మార్పు :** కనిగిరిలో చెత్త కందుకూరులో బంగారం అవుతుందా? : కందుకూరు సీటులో వైసీపీ అభ్యర్థిని ఇప్పటికి మూడు సార్లు మార్చారు. ఇప్పుడు ఇంకొకాయన (బుర్రా మధుసూదన్ యాదవ్) వచ్చాడు. ఆయన కూడా ఉంటాడో ఉండడో తెలియదు. కనిగిరిలో చెత్త కందుకూరులో బంగారం అవుతుందా? జీడీ నెల్లూరులో కూడా మూడు సార్లు మార్చేశారు. ఆయనైతే ఏకంగా డిప్యూటీ సీఎం. ఆయన సీటుకే దిక్కులేదు. మంగళగిరిలో కూడా మూడు సార్లు మార్చేశారు. ఇప్పుడు కూడా గ్యారంటీ లేదు. మళ్లీ మార్చే అవకాశం ఉంది. వాళ్ల కార్యకర్తలు రోజూ తమ ఫొటోలతో ఫ్లెక్సీలు వేసుకుంటున్నారు. పాపం సాయంత్రానికి ఆ ఫ్లెక్సీ తీసేసి మరో ఫ్లెక్సీ వేసుకోవాల్సి వస్తోంది. ఫ్లెక్సీలు మార్చినంత సులభంగా అభ్యర్థులను మార్చేస్తుండడం దేశ రాజకీయాల్లో ఎక్కడైనా చూశారా?

**వై నాట్ 175 అంట..వై నాట్ కుప్పం అంట :** జగన్ అంటున్నాడు..వై నాట్ 175..వై నాట్ కుప్పం అంట. 175 కాదు గుండు సున్నా అని మా చెల్లెమ్మలు చెబుతున్నారు. వై నాట్ పులివెందుల అని మా తమ్ముళ్లు అంటున్నారు. జగన్ ఒక బ్లఫ్ మాస్టర్. మోసం, దగా తప్ప మరేమీ తెలియని

- 3లో

## సిద్ధం సభలతో పెరిగిన వైఎస్సార్సీపీ గ్రాఫ్

- నాయకులు, కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్నిస్తున్న సిద్ధం సభలు
- ప్రజల నుంచి విశేష ఆదరణ
- 15 లక్షల మందితో చరిత్ర సృష్టించనున్న చివరి సిద్ధం మహాసభ
- త్వరలో వైఎస్సార్సీపీ మేనిఫెస్టో విడుదల
- నెల్లూరు సమన్వయకర్తగా నియమించినందుకు సీఎం జగన్ కు ధన్యవాదాలు
- సిద్ధం పోస్టర్, ప్రచార పాట ఆవిష్కరించిన రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి



**ఒంగోలు,కలంకౌంటర్ :** సిద్ధం సభలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, దీంతో వైఎస్సార్సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగిందని వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి. విజయసాయి రెడ్డి అన్నారు. ఒంగోలులోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం సిద్ధం సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనం తరం సిద్ధం పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే ప్రచారం పాటను కూడా విడుదల చేశారు. అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడు తూ సిద్ధం సభలకు ముందు, సిద్ధం సభల అనంతరం నిర్వహించిన సర్వేలు వైఎస్సార్సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగినట్లు పేర్కొన్నాయని తెలిపారు. సిద్ధం సభలకు ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే ఎన్నికల్లో 175 కి 175 అసెంబ్లీ సీట్లు, 25 కి 25 పార్లమెంటు సీట్లు గెలుస్తామన్న నమ్మకం మరింత బలపడుతోందన్నారు. ఈ నెల 10న బాపట్ల జిల్లా అద్దంకి నియోజక వర్గంలో మేదరమెట్ల వద్ద చివరిది నాల్గవ సిద్ధం మహా సభ జరగనుందని, ఈ సభకు తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాల పరిధిలోని మొత్తం 43 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 15 లక్షల మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభకు హాజరైన వారికి భోజనం, త్రాగునీరు, మజ్జిగ, పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు బీమిలి, ఏలూరు, రాప్తాడు సిద్ధం సభలకు ఒకదానికి మించి మరో సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారని వివరించారు. గడిచిన నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో ప్రజలకు ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఏమి చేశామన్న దానిపై ముఖ్యమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారని, అలాగే రానున్న 5 సంవత్సారాల్లో ప్రజలకు మరింత మంచి పాలన ఏ విధంగా అందిస్తామన్న దానిపై,

- 4లో

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి తానేటి వనిత

**నల్లజర్ల,కలంకౌంటర్ :** నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామంలో కంఠమణి నారాయణ ప్రసాద్ కుటుంబ సభ్యులను రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పరామర్శించారు. శనివారం అనంతపల్లి లో వారి స్వగృహానికి వెళ్లి నారాయణ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రసాద్ మృతి వ్యక్తిగతంగా తమకు పార్టీకి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు మండలంలోని దూబచర్ల గ్రామంలో గాంధీ కాలనీలో బోడిగడ్ల సుజాత, తాడిగడప అమావాస్య, తాడిగడప మాణిక్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్)ను కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ రవి చంద్ర-విజయలక్ష్మీ దంపతులు హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసానికి శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించారు. వారికి నూతన వస్త్రాలతో పాటు తాజా పండ్లతో కూడిన బుట్టను బహూకరించి తనను రాజ్యసభకు తిరిగి పంపించడం (నామినేట్)పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎంపీ వద్దిరాజు-విజయలక్ష్మీ లతో పాటు వారి కూతురు-అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని-సందీప్, నయుడు వద్దిరాజు నాగరాజు, మనవళ్లు గంగుల సనవ్, గంగుల సౌరవ్ లు కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ లోక్ సభ అభ్యర్థి గా కే. మాధవీ లత

**హైదరాబాద్,కలంకౌంటర్ :** బీజేపీ లోక్ సభ అభ్యర్థి గా కే. మాధవీ లత ను బీజేపీ ప్రకటించింది. ఎంత ఎదిగినా ఒదిగి వుండే నైజం ఆమె సొంతం. సింప్లిసిటీ,క్రమశిక్షణ, ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో గుర్తింపు తెచ్చుకున్న మాధవీ లత అభ్యర్థిత్వం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.






# బీసీల పక్షపాతి వైయస్ జగన్

- జగన్ కు బీసీలు అండగా నిలబడాలి ● రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య
- బీసీ కమిషన్ మెంబర్ డాక్టర్ ఎన్ మారేష్ కు ఘన సన్మానం



**విజయవాడ,కలంకౌంటర్ :** బీసీల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. శనివారం విజయవాడ గాంధీనగర్ లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో వేముల బేబీ రాణి సభ అధ్యక్షతన బీసీ కుల సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ మెంబర్ గా నియమించిన డాక్టర్ ఎన్ మారేష్ కు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ , షేక్ ఆసిఫ్, మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తో పాటు పలువురు బీసీ సంఘం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గడిచిన 58 నెలలుగా ఆంధ్రప్రదేశ్లో బీసీలకు సాంఘికంగా ఆర్థికంగా రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆయన బీసీల పక్షపాతని, వైయస్ జగన్ కు బీసీలు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా దక్కని సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆంధ్రప్రదేశ్ లో దక్కుతున్నాయని సామాన్యులను చట్టసభలకు పంపిస్తున్న ఘనత వైయస్ జగన్ కు దక్కుతుందన్నారు. బీసీ కమిషన్ మెంబర్ మారేష్ మాట్లాడుతూ తనకు రాజ్యాంగబద్ధమైన కమిషన్ లో అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీసీలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని, నవరత్నాల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలతో బీసీల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయన్నారు. బీసీ కమిషన్ ఎల్లప్పుడు బీసీల జీవన స్థితిగతులను అధ్యయనం చేస్తూ బీసీ రిజర్వేషన్ల పరిరక్షిస్తూ బీసీలకు విద్యా ఉద్యోగాలలో ఎటువంటి అన్యాయం జరగ కుండా కమిషన్ తన పరిధిలో బీసీలకు న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి శ్రీనివాస్, ఆసిఫ్ తిరుపతిరావు, మేయర్ భాగ్యలక్ష్మి, పలువురు మారేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక వర్గాలతో ముఖాముఖిగా రాము..



**గుడివాడ,కలంకౌంటర్ :** ఏలూరు రోడ్డులోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద – గుడివాడ టిడిపి ఇంచార్జ్ & అభ్యర్థి వెనిగండ్ల రాము కార్మికులతో "ఛాయ్" పే చర్చ శనివారం ఉదయం కార్మికులతో కలిసి టీ తాగుతూ భవన నిర్మాణ కార్మిక వర్గాలతో ముఖాముఖిగా మాట్లాడిన రాము. కార్మిక సోదరులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన రాము. రాముని తమవాడిగా భావించిన కార్మిక సోదరులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, పడుతున్న ఇబ్బందులను రాముకు చెప్పిన కార్మికులు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి తమ పరిస్థితులు తల్లకిందులయ్యాయని కార్మికుల ఆవేదన. గతంలో చేతినిండా పని ఉండేదన్న కార్మికులు. ఒక్క పూట పని చేసిన వచ్చిన డబ్బుతో అన్నా క్యాంటీన్లో భోజనం చేసే వారమన్న కార్మికులు. ఇసుక కొరతతో ఉపాధి లేక పస్తులు ఉంటున్నామని పలువురి కార్మికుల ఆవేదన. రాష్ట్రంలోని 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామన్న కార్మికులు. టిడిపి జనసేన కూటమి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన వెనిగండ్ల రాము వెనిగండ్ల రాము పాయింట్స్ కార్మికుల శ్రమ నుంచి పుట్టిన పార్టీ టీడీపీ. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక ఫ్రీగా ఇస్తామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులోని డబ్బంతా కార్మికుల సంక్షేమానికి వినియోగిస్తాం. రాష్ట్రంలోని కార్మిక సోదరులందరూ చంద్రబాబుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. రూపాయి ఇచ్చి రూపాయలు దోచుకునే జగన్ నైజాన్ని కార్మిక సోదరులందరూ అసహ్యించుకుంటున్నారు. గుడివాడలోని కార్మిక సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మిక్కిలినేని రమేష్, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఈ సృష్టికి మూలం మహిళలే..

- అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఈ సృష్టికి మూలం మహిళలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మహిళల ప్రగతి పైనే ఈ దేశ ప్రగతి ఆధారపడి ఉందని అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్ ప్రాంతంలోని టిఎస్ ఎస్ పిడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి విద్యుత్ శాఖ మహిళా ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిగారు కేక్ కట్ చేసి, మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి గ్రూప్ ఫోటో, సెల్ఫీలు దిగారు. రానున్న (మార్చి 8న) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. అక్కగా, చెల్లిగా, భార్యగా, తల్లిగా ఈ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మంత్రి అన్నారు. ప్రతి వ్యక్తి మహిళల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని సూచించారు. భర్త భార్యకు సరైన గౌరవం ఇస్తేనే అతనికి సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. నాడు ప్రధాని రాజీవ్ గాంధీ అమలు చేసిన రిజర్వేషన్ల వల్లనే తాను ఎంపిపి అయి, తర్వాత కాలంలో ఎమ్మెల్యే, మంత్రిగా ప్రస్థానం సాగిస్తున్నానని మంత్రి సురేఖ తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్టసభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ మహిళా సాధికారతకు నిజమైన అర్థాన్ని ఆచరణలో చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తన కోరికను మన్నించి తనకు ఘనంగా స్వాగతం పలికేందుకు వెచ్చించాలనుకున్న డబ్బును సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నందుకుగాను ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఈ సందర్భంగా మంత్రిఅభినందించారు.

# చంద్రబాబును కలిసిన ఇంటూరి





**కందుకూరు,కలంకౌంటర్ :** నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ లో మాజీ రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్న తరుణంలో ఏర్పాటు చేసిన సభకు నారా చంద్రబాబు నాయుడు విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు.

# రామాయపట్నం పోర్ట్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి



**గుడ్లూరు, కలంకౌంటర్ :** కర్లపాలెం గ్రామంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని, జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి, నిర్వాసితుల సంక్షేమ సంఘంనాయకులు జి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు మాట్లాడుతూ, 2013 చట్టం ఆధారంగా నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాత మాత్రమే కోర్టు నిర్మించుకోవాలని, కానీ రామాయపట్నం పోర్టు నిర్మాణం చేపట్టారు గాని నిర్వాసితులకు పునరావసం కల్పించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పోర్టు కోసం అన్ని వదులుకొని త్యాగం చేస్తే వారికి నష్ట పరిహారం చెల్లించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని తప్పుపట్టారు ఆరు రోజులు సమ్మె చేస్తే గాని ప్యాకేజీ వచ్చిందంటే దీనిని బట్టి ప్రభుత్వం నిర్వాసితుల పట్ల ఎంత శ్రద్ధ తీసుకుంటుందో అర్థమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇస్తామని చెప్పారు కానీ వాళ్లకి ఇచ్చిన ప్యాకేజీ లోనే జీవితకాలపు కరువు భత్యం లేదా ఉద్యోగం క్రింద 5 లక్షలు ఇచ్చి పది రూపాయల బాండ్ పేపర్ పై సంతకాలు పెట్టించుకోవడం సరైనది కాదు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్వాసితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆనాటికి 18 సంవత్సరాలు నిండిన బాలికలకు కూడా ప్యాకేజీ ఇస్తామని లిస్టులో పేర్లు వస్తే సుమారు 14 మందికి ప్యాకేజీ ఇవ్వకుండా ఆపివేయడం ఎంతవరకు సమంజస్మని ఆయన ప్రభుత్వ చర్యను తప్పుపట్టాడు వెంటనే ఈ 14 మందికి ప్యాకేజీ విడుదల చేయాలని లేకుంటే కోర్టు దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరికీ 2024 ప్రాతిపదిగ్గా నిర్ణయించి వారికి కూడా ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరువు భత్యం కింద రోజుకి వంద రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు ఐదు సంవత్సరాల పాటు రోజుకు కుటుంబానికి 450 రూపాయలు చొప్పున లెక్క కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెట్టీలు ఏర్పాటు చేయాలని స్మశానాలు ఏర్పాటు చేయాలని వెంటనే స్థలాలు ఏర్పాటు చేసి ఇవ్వాలని ఇండ్లకు నష్టపరిహారం చాలా తక్కువగా నిర్ణయించారని మరలా రీసర్వ్ చేసి ఈనాటి రేట్ల ప్రకారం ధర నిర్ణయించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు వెంటనే ప్రభుత్వం కదిలి నిర్వాసితుల సమస్యల పరిష్కారం చేయాలని లేకుంటే మరోసారి మూడు గ్రామాలు కలిపి ఆందోళనకు పూనుకుంటామని మూడు గ్రామాల నాయకులు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివి ప్రసాద్ కృష్ణపట్నం పోర్టు బాధ్యులు గోగుల సీనయ్య సిఐటియు జిల్లా నాయకులు జి వి కుమారు గ్రామ నాయకులు చాపల చిన్న రమణయ్య చాపల శ్రీను చాపల శ్రీనివాసులు చాపల ఏడుకొండలు చాపల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి వితరణ



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** నేడు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి రూపాయలు ఐదువేలు వితరణగా ఇవ్వడం జరిగిందని వాణి ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బూదవాడ మెడికల్ ఆఫీసర్ ఎన్ అనిల్ కుమార్ కు, పి పి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె నాగరాణి కి ట్రస్ట్ కార్యాలయంలో చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు. వికలత్వ రహిత సమాజమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహిస్తున్న పల్స్ పోలియో ప్రోగ్రాంకు సహకరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ అనిల్ కుమార్, డాక్టర్ జె నాగరాణి, ఏఎన్ఎం కుమారి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7 నుంచి ప్రజాగళం పేరుతో ప్రజల్లోకి చంద్రబాబు





**పామర్రు (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** ఈ నెల 7వ తేదీన కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలో జరగబోయే "ప్రజాగళం" ప్రారంభోత్సవ సభ స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి జనసేన ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర , మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు , పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా , పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ కాగితా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న, బొత్స ఝాన్సీ , మంత్రి గుడివాడ అమర్నాథ్. ఎమ్మెల్యే వాసుపల్లి...





**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న, బొత్స ఝాన్సీ , మంత్రి గుడివాడ అమర్నాథ్. ఎమ్మెల్యే వాసుపల్లి... బొత్స ఝాన్సీ కామెంట్స్... ఉత్తరాంధ్రా కల్పవల్లి కనకమహాలక్ష్మి అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నాను. విశాఖలో పోటీ చేస్తున్నవారికి తల్లి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించాను. విశాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తాను. విశాఖపట్నం నా పుట్టినిల్లు. మెట్టినిల్లు విజయనగరం. నేను విశాఖలో చదువుకున్నాను. గతంలో ఎం.పీగా పని చేసిన అనుభవం ఉన్నది. గతంలో ఉత్తరాంధ్రాలో ఉన్న అనేక సమస్యలపై పని చేసాను. ప్రజలు వైసీపీకే ఓట్లు వేస్తారు.

## అగ్నికి ఆహుతి అయిన పొగాకు



**కొండపి,కలంకౌంటర్ :** స్థానిక మండలం కట్టుబడిపాలెం గ్రామంలో అనుమోలు వెంకటేశ్వర్లు అనుమోలు ఆదిలక్ష్మి అను రైతులకి చెందిన పొగాకు బ్యార్ని దగ్గర పచ్చాకు కూలీలు ఏర్పాటు చేసుకున్న గుడిసెల్లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.దీనికి కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణం అంటున్నా స్థానిక గ్రామస్థులు. ఆ ప్రక్కనే ఉన్న గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్లు ఒకేసారి పేలటంతో చుట్టూపక్కల జనం ఏమి జరుగుతుందో అని భయంతో పరుగులు తీశారు. ఎటువంటి ప్రాణ నష్టము జరగకపోవటంతో కట్టుబడిపాలెం ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.రెండు పొగాకు బ్యార్నిలకు సంబంధించి అయిదు లక్షల రూపాయల పొగాకు అగ్నికి ఆహుతైంది అని యజమానులు వివరాలు అందించడం జరిగింది.కొండపి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇస్తే మా పరిధి కాదు అనడంతో దిక్కుతోచని స్థితిలో 100 కాల్ చేయడంతో టంగుటూరు నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది అని గ్రామస్థులు వాపోయారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత - ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



**ఉలవపాడు,కలంకౌంటర్ :** ఉలవపాడు మండలం, రామాయపట్నం గ్రామ వాస్తవ్యులు రాసాని శ్యామల భర్త రామస్వామి చికిత్సకు సంబంధించి రు.1,54,000/- (ఒక లక్ష యాభై నాలుగు వేల రూపాయలు) ను మరియు లింగసముద్రం మండలం, లింగసముద్రం గ్రామ వాస్తవ్యులు షేక్ నసీమా చికిత్సకు సంబంధించి రు.1,20,000/- (ఒక లక్ష ఇరవై వేల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు లబ్దిదారులకు చెక్కులను అందజేయడమైనది. ఈ విషయమై, లబ్దిదారులు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆదాయం రూ 9,29,220/-లు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం మాలకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆదాయం రూ 9,29,220/-లు వచ్చాయని ఆలయ సహాయ కమిషనరు, కార్యనిర్వాహణాధికారి కే బీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మాల్యా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పంచామృతాభిషేకం, హెూమం,అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవోడు కేబీ శ్రీనివాసరావు స్వయంగా దగ్గరుండి అన్నీ ఏర్పాట్లు చేశారు . ఆలయ ఈవో అన్న ప్రసాదం వద్దనే ఉండి అన్న ప్రసాదం వద్ద భక్తులకి అన్న ప్రసాదం అందే విధానాన్ని పర్యవేక్షించారు. భక్తులు పొంగళ్ళు పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించుకున్నారు. అన్న ప్రసాదానికి భక్తులు రూ 3,56,820/-లు విరాళాలు అందజేశారు. స్వామివారిని పలువురు వీఐపీలు దర్శించుకున్నారు. వి వి పాలెం ఎస్సై మహేంద్ర నాయక్ భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తన సిబ్బందితో విధులు నిర్వహించారు.

## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన బెజవాడ ప్రసాద్



**కందుకూరు,కలంకౌంటర్ :** మాజీ రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీ లో చేరిక సందర్భంగా నెల్లూరు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బెజవాడ ప్రసాద్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితెలుగుదేశం పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని,వారి రాకతో నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ క్యాడర్లో మంచి ఉత్సాహం వచ్చిందని, నెల్లూరు జిల్లాలో సీట్లన్నీ తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని బెజవాడ ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

# బచ్చుల అర్జునుడు కి ఘన నివాళి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మాజీ శాసనమండలి సభ్యులు, తెదేపా క్రమశిక్షణ సంఘం సభ్యులు బచ్చుల అర్జునుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకున్న మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర , మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు , మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,గొర్రెపాటి గోపీచంద్ ,నగర అధ్యక్షులు ఇలియాస్ , వెంకన్న , అర్జునుడి కుమారుడు బచ్చుల బోస్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ పట్టణం జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షుడు దొక్కు రాంబాబు,ఇతర కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కొడాలి నాని శుభాకాంక్షలు తెలియచేశారు. తొలుత ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు దేవస్థాన సాంప్రదాయం ప్రకారం, అధికారులు గౌరవ స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నానికు,వేద పండితులు వేద ఆశీర్వచనాలు ఇస్తు, స్వామివారి ప్రసాదం అందచేసి దేవస్థాన సంప్రదాయం ప్రకారం సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన మండపం వద్ద జరిగిన కమిటీ అభినందన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ. ఆధ్యాత్మిక చింతన కలిగిన వ్యక్తులనే దేవాలయ కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హిందూ మతానికి వ్యతిరేకమనే , తప్పుడు సంకేతాలను ప్రజల్లో కల్పించేలా ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఎమ్మెల్యే నాని మండిపడ్డారు.కృష్ణ పుష్కరాల పేరుతో గత ప్రభుత్వం 40 దేవాలయాలను కూల్చివేస్తే, వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ నగదుతో చంద్రబాబు కూల్చివేసిన, దేవాలయాలను సీఎం జగన్ పునర్ నిర్మించారని కొడాలి నాని తెలియచేశారు. స్వతంత్రం వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి, దేవదాయ శాఖ డబ్బులు కాకుండా, ప్రభుత్వ డబ్బులు వినియోగించిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. మన సమీపంలోని విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ప్రభుత్వం విడుదల చేసిన 75 కోట్లతో మెరుగైన వసతుల కల్పన ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గుడివాడలో పెద్ద శివాలయం అభివృద్ధికి రెండు కోట్లు, జొన్నపాడు శివాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం 70 కోట్లు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం దేవాలయాల అభివృద్ధికి, దేవదాయ శాఖ నిధులు మాత్రమే వినియోగించేవారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కులాలు, మతాల మధ్య రేచ్చగొట్టే ప్రయత్నాలను ప్రతిపక్షాలు చేస్తున్నాయని, చంద్రబాబు ఎప్పుడు చెప్పే డబ్బా కబుర్లను ప్రజలు నమ్మవద్దని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల వైభవాన్ని మరింత పెంపొందించేలా కమిటీలు పని చేయాలని సూచించారు. ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు.అనంతరం కమిటీ చైర్మన్ రాంబాబు,ఎమ్మెల్యే కొడాలి నానిలను ధార్మిక సంస్థల



సభ్యులు గజమాలలు,శాలువాలతో సత్కరించారు. కమిటీ సభ్యులు వంగపండు బ్రహ్మాజీ, అంకెం ధనలక్ష్మి, దొండపాటి కృష్ణారావు, మామిళ్ళపల్లి రమ్య రెడ్డి, గుమ్మడి నాగేంద్ర, తాడిపర్తి సునీతలను వైసిపి నేతలు,భక్తులు పులమాలలతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇఓ నటరాజన్ షణ్ముగం,వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్,పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, జిల్లా యు-వజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ,వైసిపి నాయకులు రావులకొల్లు సుబ్రమణ్యం,తోట శివాజీ, దారం ఏడుకొండలు, పొట్లూరి మురళీధర్, జిల్లా రఘు, చందరాల హరి రాంబాబు, రమణ కుమార్, అగస్త్యరాజు కృష్ణమోహన్, పర్వతనేని ఆనంద్, లోయ రాజేష్, బంటుమిల్లి సూర్యనారాయణ, గంటా సురేష్, రేమల్లి నీలాకాంత్, సయ్యద్ గఫార్, జోగా సూర్యప్రకాశరావు, బొగ్గరపు తిరుపతయ్య, గంట ఆనంద్,గులిపల్లి ప్రభాకరరావు, వేంపల అప్పారావు, కొర్నిపాటి గణపతి, డాక్టర్ ఆర్కే, తోట నాగరాజు, కందుల నాగరాజు ,గంట చంద్రశేఖర్,డాక్టర్ బందారు శ్యామ్ కుమార్, ఘంటా శ్రీనివాస రావు,వేంపటి సైమన్, పాలడుగు రాంప్రసాద్,ముదెడ్ల ఉమా, అల్లం రామ్మోహనరావు, కొలుసు శివ,పలు స్వచ్ఛంద , ధార్మిక సంస్థల సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ అంకమ్మ తల్లి కి వైభవంగా అభిషేకం పల్లకి సేవ

● అభిషేకంలో పాల్గొన్న డాక్టర్ మహేష్ రెడ్డి, డాక్టర్ ఇంద్రాణి దంపతులు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత, ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం నిర్వహించే పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు.శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో, పసుపు, కుంకుమ, గంధం, విభూదిలతో కన్నుల పండుగ గా అమ్మవారి అభిషేకం జరిగింది. అభిషేకానంతరం అమ్మవారిని నైనానందకరంగా అలంకరించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. మహిళా భక్తులు లలిత సహస్రనామ పారాయణ అన్ని ఆలపించారు.డాక్టర్ ఉమా మహేష్ రెడ్డి, ఏరియా వైద్యశాల మాజీ సూపర్డెంట్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఇంద్రాణి దంపతులు, వారి కుమారులు ఫణి అభిరామ్ రెడ్డి, ధీరజ్ రామ్ రెడ్డి ఉభయ దాతలుగా వ్యవహరించారు. రాత్రి కన్నుల పండుగగా శ్రీ అంకమ్మ తల్లి పల్లకి సేవ శుక్రవారం రాత్రి నిర్వహించారు. తొలుత శ్రీ అంకమ్మ తల్లికి పూజ నిర్వహించి పల్లకి సేవ ప్రారంభించారు. అమ్మవారి పల్లకి సేవలో డాక్టర్ దంపతులు పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలతో, కోలాటం నృత్యాలతో పల్లకి సేవ వైభవంగా జరిగింది. పల్లకి సేవ ముందు శ్రీ నటరాజ నాట్యమండలి సరస్వతీ నిలయం వారు వారు చిన్నారులచే నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. జై అంకమ్మ తల్లి నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఇంటర్మీడియట్ పరీక్షల కావడంతో విద్యార్థిని విద్యార్థులు తమ హాల్ టికెట్లను అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజలు చేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రముఖ విద్యావేత్త డివిఆర్






**మచిలీపట్నం,కల్చరల్,కలంకౌంటర్ :** మార్చి 18 నుండి ప్రారంభం కాబోయే పదవ తరగతికి విద్యార్థులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ఉండాలని ప్రముఖ విద్యావేత్త గట్టిగా వెంకటేశ్వరావు అన్నారు. 10 వ తరగతి పరీక్షలు పురస్కరించుకుని మచిలీపట్నం డివిజన్ 9వ వార్డు కార్పొరేటర్ రాసంశెట్టి వాణి చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల మోటివేషన్ క్లాసులో డివిఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనవని అన్నారు విద్యార్థులు పరీక్షలు పట్ల భయంతో ఉండకూడదని ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు ఈ నెల రోజులు ఉదయం లేవటం చదువుకోవడం చేయాలని అన్నారు పతి విద్యార్థి పరీక్షా కేంద్రానికి కనీసం 30 నిమిషాలు ముందుగానే చేరుకోవాలని సూచించారు పదో తరగతి పరీక్షలో విద్యార్థులు ముందుగా తమకు పూర్తిగా తెలిసిన ప్రశ్నలకు సమాధానం రాయాలని చేసి దస్తూరి సక్రమంగా ఉండి పేపర్ దిద్దే వారికి అర్థమయ్యే రీతిలో ఉండాలని అన్నారు విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో భయాందోళనకు గురికాకూడదు అన్నారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఈ విధమైన మోటివేషన్ తరగతులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నంలో పత్తి ఏడాది మంచి ఫలితాలను అందిస్తున్న పాండురంగ మున్సిపల్ హైస్కూల్ లో 140 మంది విద్యార్థులు పదవ తరగతి హాజరవటం అభినందనీయమని అన్నారు మంచి ఉపాధ్యాయులు కలిగిన స్కూల్లో మొత్తం ఫలితాలు అందించి జిల్లాకి ఆదర్శప్రాయం కావాలని అన్నారు కార్పొరేటర్ వాణి మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకునే స్కూల్లో డివిఆర్ వంటివి విద్యావేత్తలు ఉచితంగా మోటివేషన్ క్లాసులు చెప్పటం పిల్లల అదృష్టమని అన్నారు ప్రభుత్వం అన్ని సదుపాయాన్ని కల్పిస్తుందని ఆత్మీయ శ్వాస అందించడానికి ఈ క్లాసులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సమస్య అధ్యక్షులు పి సాయి కృష్ణ ప్రసాద్ కార్యదర్శి బాబ్జి చైర్మన్ వి రంగారావు పివి శ్రీనివాసరావు కంచర్లపల్లి కృష్ణమోహన్ స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా 2024 మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ డైరీని అతిధులు ఆవిష్కరించారు

# శంఖారావం సభను విజయవంతం చేయాలని పిలుపు : ఎమ్మెల్యే స్వామి, సత్య



**టంగుటూరు,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళ రథసారథి చేపట్టిన శంఖారావం సభను విజయవంతం చేయాలని కొండపి శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. ఒంగోలు హైవేపై ఉన్న ఐటీసీ ఎదురుగా ఉన్న దామచర్ల వారి కంపెనీ లో శనివారం ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద6 ఎమ్మెల్యే స్వామి ఈ నెల 8న కొండపి నియోజకవర్గ పరిధిలో జరగనున్న శంఖారావం సభ విజయవంతానికి టీడీపీ జేనసేన నేతలు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలానే చంద్రబాబు నాయుడు రా. కదలిరా కార్యక్రమంతో రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపుతున్నారని తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో టీడీపీ జేనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయన్నారు. ఎక్కడ చూసినా టీడీపీ జనసేన కూటమి గురించి ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందన్నారు. భవితారాల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ మోస కారి మాటాలు నమ్మి యువత మోసపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీల కులు అడకా స్వాములు తోపాటు ఆరు మండలాల టీడీపీ జనసేన అధ్యక్షులు పాల్గొన్నారు.

# బంగారు కొనుగోలు సమయంలో జీఎస్టీ విధింపుపై పునఃపరిశీలన చేయాలి

● కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖ రాసిన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బంగారం, బంగారం నగలు కొనుగోళ్ల సమయంలో కొన్న వస్తువులపై జీఎస్టీ 3 శాతం విధించడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిపై ఆర్థిక భారం పడుతోందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎంపీ బాలశౌరి లేఖ రాశారు. చిన్న చిన్న బంగారం వస్తువుల నుంచి నగలు కొనేవారికి ట్యాక్స్ విధించడం సరికాదని ఎంపీ బాలశౌరి సూచించారు. దీని వల్ల సామాన్య ప్రజలు, పేదలు చిన్న దుకాణాల వద్ద బంగారం కొనుగోలు చేస్తున్నారన్నారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని ఎంపీ తెలిపారు. ఆయా దుకాణాల్లో ఎలాంటి జీఎస్టీ బిల్లులు లేకుండా క్రయవిక్రయాలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. చిరు వ్యాపారులు అనేక మంది ట్యాక్స్ పరిధిలోకి రాకుండా బంగారం వ్యాపారం చేస్తున్నారని దీని వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే.. బంగారు కొనుగోళ్లపై ఎలాంటి జీఎస్టీ విధించకూడదని అన్నారు. అప్పుడే చిరు వ్యాపారులు, ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు ఇలా..** బంగారం కొనుగోలు సమయంలో వేసే 3 శాతం జీఎస్టీని తీసివేసి... బంగారం ఇంపోర్ట్ లేదా తయారీ చేసే సమయంలోనే సెంట్రల్ సీశాట్ టాక్స్ 5 శాతం, లేదా సెంట్రల్ ఎక్సైజ్ టాక్స్ 10 శాతం విధించాలని ఎంపీ బాలశౌరి సూచించారు. అలా చేస్తే బంగారు ప్రారంభంలోనే ట్యాక్స్ పడుతుందని.. కొనుగోలు దారులపై ఎలాంటి టాక్స్ పడకుండా ఉంటుందన్నారు. ట్యాక్స్ చెల్లింపులు కొనుగోలుదారులపై లేకపోతే బ్లాక్ మార్కెట్ వ్యాపారం మూతపడుతుందని, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారికి లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ అంశంపై మంత్రి కూడా సానుకూలంగా స్పందించారని ఎంపీ పేర్కొన్నారు. బంగారు నగల కొనుగోళ్లపై 3 శాతం రాయితీ వెయ్యడం వల్ల చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపారులు, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని ఈ విషయాన్ని మంత్రి సీతారామన్ పరిశీలించాలని ఎంపీ కోరారు. నేరుగా కొనుగోలుదారులపై ట్యాక్స్ వేసే బదులు, బంగారు దిగుమతి వద్ద, తయారీ దశలోనే సెంట్రల్ ట్యాక్స్ విధిస్తే మేలని ఎంపీ సూచించారు. బంగారంపై తొలిదశలోనే ట్యాక్స్ విధిస్తే ప్రభుత్వానికి మరింత ఆదాయం పెరుగుతుందని, ట్యాక్స్ ఎగవేతలు, బ్లాక్ మార్కెట్ ఉండదని ఎంపీ తెలిపారు. ఈ విధానాన్ని అమలు చేస్తే బంగారం వ్యాపారం మరింత వేగంగా విస్తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదలందరికీ సొంత ఇళ్ళు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం - ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి




**కందుకూరు,కలంకౌంటర్ :** నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు రిజిస్ట్రేషన్ల హక్కు పత్రాలను లాంఛనంగా, అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి . శనివారం ఉదయం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ...నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, రిజిస్ట్రేషన్ హక్కు పత్రాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున మహిళలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడం ఒక చరిత్ర అన్నారు. దేశంలో కనీ విని ఎరుగని రీతిలో మహిళామణులకు ఆయన ఇతోధికంగా పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే మానుగుంట మహిధర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయాల్లో కనీస విలువలు ఉండక్కర్లేదా?

(మొదటిపేజీ తరువాయి)



వ్యక్తి జగన్. జగన్ తానొక్కడినే రాజు అనుకుంటున్నాడు. సిద్ధం మీటింగ్ అంటాడు. ప్రజలు నవ్వుకుంటున్నా లెక్కచేయకుండా ముందుకు పోతుంటాడు. ఆయన మీటింగ్ పెడితే స్కూళ్లన్నింటికీ సెలవులు ఇచ్చేయాల్సిందే. 5 జిల్లాల పరిధిలో ఉండే బస్సులన్నీ ఈయనకే ఇవ్వాలి. మనం మీటింగ్ పెట్టుకుంటే డబ్బులు కట్టినా బస్సులు ఇవ్వరు కానీ ఈయనకు మాత్రం ఆర్టీసీ వాళ్లు ఊడిగం చేస్తుంటారు. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాం. బస్సులు ఎందుకు ఇవ్వలేదో నువ్వు నాకు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక 40 రోజులే ఉంది. ఆ తర్వాత చెబుతా నీ కథ అని చంద్రబాబు పేర్కొన్నారు.

**టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు :** నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ రా కదలిరా సభ కోసం నెల్లూరు వచ్చారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన అర్ధాంగి వేమిరెడ్డి ప్రశాంతిలకు చంద్రబాబు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆత్మీయ స్వాగతం పలికారు. రాష్ట్రం బాగు కోసం కలిసి పనిచేద్దాం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి కుటుంబం చంద్రబాబును సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించింది., వేమిరెడ్డి కుటుంబంతో పాటు నెల్లూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. నెల్లూరు పీవీఆర్ కన్వెన్షన్ లో ఈ కార్యక్రమం జరిగింది. చంద్రబాబు స్పందిస్తూ రాజకీయాల్లో అజాతశత్రువు వంటి వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజాసేవకు మారు పేరు వేమిరెడ్డి. ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక ఉద్దేశంతోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఆయన రాకతో నెల్లూరులో సునాయాసంగా గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు కార్పొరేషన్ మొత్తం ఖాళీ అయిపోతుందన్నారు. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని చెప్పారు. రాజకీయాలకు గౌరవం తెచ్చే వ్యక్తులకు టీడీపీ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చంద్రబాబు ఉద్ఘాటించారు.

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672



**పేర్ని కిట్టు జన్మదిన సందర్భంగా కోనేరు సెంటర్ లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతీ కుసుమ రాణి,వైసీపీ నాయకులు చిటికిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.**

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# హు కిల్డ్ బాబాయ్..జగన్ ఇప్పటికైనా చెప్పాలి : చంద్రబాబు నాయుడు





**దాచేపల్లి,కలంకౌంటర్ :** రాష్ట్రాన్ని కాపాడుకొనేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లిలో ఏర్పాటు చేసిన 'రా.. కదలిరా' సభలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు టీడీపీ లో చేరారు. ఆయనకు చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్నాడు జిల్లాలో తలపెట్టిన వాటర్‌గ్రిడ్, వరికిపుడిసెల ఎత్తిపోతలను ఏడాదిలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధికి తమ వెంట నడవాలని కోరారు. "కార్యకర్తలను కాపాడుకునేందుకు యరపతినేని ఎన్నో త్యాగాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కులమతాలకు అతీతంగా ఓటు వేయాలి. వైకాపా ప్రభుత్వం పనైపోయిందని పోలీసులు కూడా గ్రహించాలి. హు కిల్డ్ బాబాయ్ ప్రశ్నకు జగన్ ఇప్పటికైనా సమాధానం చెప్పాలి. బాబాయ్‌ను ఎవరు చంపారో చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలి. హత్యలు చేసేవారు రాజకీయాలకు పనికిరారని, ఎంతో బాధతో అన్న పార్టీకి ఓటు వేయొద్దని మీ చెల్లే చెప్పింది. సొంత చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తాడా? టిష్యూ పేపర్‌లా వాడుకుంటారు. జగన్‌ది యూజ్ అండ్ త్రో విధానం. మరో 40 రోజుల్లో జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్దంగా ఉన్నారు. బెంగళూరు, ఇడుపులపాయ, కడప, హైదరాబాద్, తాడేపల్లిలో జగన్‌కు ప్యాలెస్‌లు ఉన్నాయి. అవన్నీ సరిపోక రుషికొండలో మరో ప్యాలెస్ కట్టారు" అని చంద్రబాబు విమర్శించారు.

# రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యావ్యవస్థకు ప్రాధాన్యత నిచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి - మంత్రి సురేష్



**పొన్నలూరు, కలంకౌంటర్ :** పొన్నలూరు మండలం చెన్నిపాడు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు నాడు - నేడు పథకం కింద 1 కోటి 33 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు & కొండపి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ డా??ఆదిమూలపు సురేష్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మ-ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యావ్యవస్థలో సమూల మార్పులను తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని తెలిపారు. అమ్మ ఒడి గోరుముద్ద పథకాల ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేశారని అన్నారు. అంతకుముందు మంత్రి సురేష్ కు చెన్నిపాడు లో ఘన స్వాగతం పలికారు. స్కూలు ఆవరణలో దాతలు వెంకటరమణ ఏర్పాటు చేసిన సరస్వతి దేవత విగ్రహానికి పూజకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి తో పాటు ఎంపీపీ మాధవ్ , చెన్నిపాడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి భాస్కర్ , మాజీ ఎంపీటీసీ వెన్నపూస శ్రీనివాస రెడ్డి , విద్యా కమిటీ ఛైర్మన్ వెన్నపూస చెన్నారెడ్డి , వెన్నపూస రమేష్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు పల్లపోలు బాలకోటిరెడ్డి ,జడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు ,JCS కన్వీనర్ తిరుపతి రెడ్డి , వైస్ ఎంపీపీ శివయ్య , వైస్సార్సీపీ నాయకులు నాయకులు & పంచాయతీ రాజ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# సిద్దం సభలతో పెరిగిన వైఎస్సార్సీపీ గ్రాఫ్

(మొదటి పేజీ తరువాయి)

మేనిఫెస్టోలో ఏఏ అంశాలు పొందుపరుస్తున్నారన్న విషయాలను సభలో సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారని అన్నారు. మేనిఫెస్టో తయారవుతోందని, త్వరలో విడుదల చేస్తారని అన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సభను ఉద్దేశించి ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తారని అన్నారు. చివరి సిద్ధం మహా సభ ముగిసిన అనంతరం ఎన్నికల పర్వం మెదలవుతుందని, మార్చి 13, 14 తేదీల్లో ఎన్నికల ప్రకటన రావచ్చని భావిస్తున్నామన్నారు.

**సిద్ధం సభ 100 ఎకరాల స్థలంలో నిర్వహిస్తున్నట్లు..** అవసరమైతే ప్రక్కనున్న మరో వంద ఎకరాలు కూడా వినియోగించుకుంటామన్నారు. సిద్దం మహాసభ అనంతరం వీలైనన్ని నియోజక వర్గాలు కవర్ చేసే విధంగా ఎన్నికల ప్రచారా సభలు నిర్వహిస్తామని, గతంలో బీసీల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో ప్రజలం దరికీ తెలుసన్నారు. వారికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా జగన్ ప్రభుత్వం అందించిన చేయూత ఎవ్వరూ మర్చిపోలేదన్నారు. అనుకున్న టార్గెట్ తప్పక చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిద్ధం సభలకు విశేష ఆదరణ లభిస్తోందని, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకుల సమన్వయంతో పనిచేసి విజయం సాధిస్తామన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కలిసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఏ మాత్రం ప్రభావం చూపదన్నారు. అంతకుముందు 6 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 43 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకులకు మేదరమెట్ల సిద్దం సభకు సన్నాహక సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు. 15 లక్షల మంది హాజరుకానున్న సభలో ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకుల అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తనపై నమ్మకంతో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అంతకు ముందు నెల్లూరు, ఒంగోలు జిల్లాల పార్టీ కో-ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలినెని శ్రీనివాస్ రెడ్డి, మేరుగు నాగార్జున, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు తదితరులు సభలో పాల్గొన్న వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమ ంలో రీజనల్ కో-ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, కాకాని గోవర్ధనరెడ్డి, అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు,లోక్ సభ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, గురుమూర్తి, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, విజయనగరం జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ లోక్ సభ అభ్యర్థులు వీరే

-హైదరాబాద్,కలంకౌంటర :

# పురపాలక సంఘ వాణిజ్య సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి







**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలో రైతు బజారు పక్కన పాత లారీ స్టాండ్ స్థానంలో నిర్మించిన నూతన పురపాలక సంఘ వాణిజ్య షాపుల సముదాయాన్ని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకి షాపింగ్ కాంప్లెక్స్ కాంట్రాక్టర్లు పబ్లిశెట్టి శివ,మురారి శెట్టి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛ అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఎట్టకేలకు మున్సిపాలిటీకి సంబంధించి షాపింగ్ కాంప్లెక్స్ ను 70 లక్షల రూపాయలతో, 18 షాపులను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో వాణిజ్య సముదాయం నిర్మించటం ద్వారా వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. గతంలో ఏరియా ఆసుపత్రి ఎదురుగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. వీటి ద్వారా మున్సిపాలిటీకి నెలకి సుమారు రెండున్నర లక్షల రూపాయల శాశ్వత ఆదాయం వస్తుందని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో తగినన్ని నిధులు లేకపోవడం వలన ఉన్న నిధులకు తగ్గట్టుగా షాపింగ్ సముదాయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కందుకూరు పురపాలక సంఘంలో ముత్యాల కుంట వద్ద పార్కును అద్భుతంగా ఏర్పాటు చేసుకున్నామని, దానిలో ఒక షాపును కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. కందుకూరుకు బైపాస్ ను ఏర్పాటు చేయలేకపోవడం తనకు ఎంతో బాధగా ఉందని అన్నారు. ప్రభుత్వం వద్ద సరైన నిధులు లేకపోవడం వల్ల జాప్యం జరిగిందని, జాప్యం జరగటం వల్ల భూ అంచనాల విలువ పెరిగిపోయిందని దానివలన బైపాస్ ను ఏర్పాటు చేయలేకపోతున్నామని తెలిపారు. కందుకూరు పక్క గుండా వెళ్లే నేషనల్ హైవే కూడా త్వరలోనే ప్రారంభం చేసుకుని రాకపోకలు పునరుద్ధరణ జరుగుతుందని అన్నారు. దాని వలన కూడా పట్టణంలో కొంత రద్దీ తగ్గుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి మున్సిపల్ సిబ్బంది, వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పేర్ని కిట్టు జన్మదిన వేడుకలు

-మచిలీపట్నం,కలంకౌంటర్ :




# బీసీ మహాసభ సాక్షిగా బీసీ డిక్లరేషన్ ప్రకటన : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీల అభిప్రాయాలు..ఆలోచనలు తెలుసుకోవడం జరిగిందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో దారుణంగా దెబ్బతిన్న బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా తిరిగి ఉన్నత స్థానాల్లో నిలపాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. బీసీల అభిప్రాయాలు, చంద్రబాబు ఆలోచనల కలగలిసి టీడీపీ ప్రకటించబోయే బీసీ డిక్లరేషన్ ) అని చెప్పుకొచ్చారు. మార్చి 5న మంగళగిరి సమీపంలోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా జయహో బీసీ మహాసభ సాక్షిగా బీసీ డిక్లరేషన్‌ను చంద్రబాబు ప్రకటిస్తారని తెలిపారు. బీసీ డిక్లరేషన్ రూపకల్పనకు యనమల రామకృష్ణుడి నేతృత్వంలో టీడీపీ 15 మంది సభ్యుల కమిటీని నియమించిందన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పాటు బీసీకులగణన నిర్వహణకు సంబంధించిన అంశాల్ని కూడా డిక్లరేషన్లో ప్రకటిస్తామన్నారు. జయహో బీసీ డిక్లరేషన్ మహాసభకు రాష్ట్రం నలుమూలల నుంచీ బీసీలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ సోదరుల నినాదాలతో తాడేపల్లి ప్యాలెస్ కంపించాలని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని కలసిన ఎంపీ విజయసాయిరెడ్డి





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని శనివారం ఎమ్మెల్యే సొంత గ్రామమైన మాచవరంలో వారి ఇంటి వద్ద రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంటరీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. విజయసాయిరెడ్డి ఎమ్మెల్యే మహిధర్ రెడ్డిని కలవడం నియోజకవర్గంలో హాట్ ట్రాఫిక్ గా మారింది. విజయసాయి రెడ్డి వెంట ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ బీద మస్త్రాన్రావు, మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి, కందుకూరు వైయస్సార్సీపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారని, అందువలన తనని మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చారని, విజయ్ సాయి రెడ్డి తన మధ్య స్నేహ సంబంధం ఉందని అందువలన తనని కలవడానికి వచ్చారని తెలిపారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com